# అంత్యకాల సువార్త

**అంత్యదినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను (అ॥కార్య.2:17)** అని యోవేలు ప్రవక్త ద్వారా ప్రవచింపబడిన ప్రవచనము **AD** 31లో పెంతెకోస్తుపండుగ దినమున 120మంది ప్రజలతో పరమతండ్రిని ఆరాధించుచున్నవారి మీద పరిశుద్ధాత్మ దిగి నెరవేర్చబడినది. కావున అంత్యదినములు అంటే అపోస్తలులకాలమైన మొదటి శతాబ్దము (2.తిమో 3:1–5). ఇప్పుడు మనమున్న కాలము అంత్యకాలము కాదు, కడవరి కాలము. గనుక అంత్యకాల సువార్త అంటే ఆదిఅపోస్తలులు బోధించిన సువార్త అని మనం గుర్తుంచుకొనవలసియున్నది.

**BC 04** మెస్సీయ జన్మదినము పర్ణశాల పండుగ దినములు..........................................ఏతనీమ్ 15వ తేదీ

**AD 31** మెస్సీయ మరణదినము పస్కా, పులియని రొట్టెల పండుగ దినములు.......................నీసాను 14వ తేదీ

**AD 50** నుండి **AD 95** వరకు క్రొత్తనిబంధన పుస్తకములు వ్రాయుచునే ఉన్నారు. గనుక ఏ అపోస్తలుడును మొదటి శతాబ్దంలో క్రొత్తనిబంధన పుస్తకములతో సువార్త చెయ్యలేదు. వారు ఉపయోగించిన గ్రంధము కేవలం **ధర్మశాస్త్రము – ప్రవక్తల వచనములు** (ఆదికాండము నుండి మలాఖీ) మాత్రమే. వారంతా యూదులు, హెబ్రీయులు; అంత్యకాలసువార్త ప్రారంభమైన స్థలము ఇశ్రాయేలు దేశంలోని యెరూషలేం, యెషయా 2:3.

యెరూషలేమునుండి ప్రారంభించబడిన ఈ అంత్యకాలసువార్త యూదయ, సమరయ దేశములందంతటను అటు తరువాత భూదిగంతములవరకును సాక్ష్యార్థమై ప్రకటించబడుతూఉంది (అ॥కార్య. 1:8). ఆ నేపద్యంలోనే మెస్సీయ శిష్యుడైన తోమా మొదటి శతాబ్దంలోనే ఈ సత్యసువార్తను మన ఇండియా దేశమునకు తీసుకొనివచ్చాడు. గనుక అంత్యకాల సువార్త అని బోధించువారెవరైనను ఆదిఅపోస్తలులు బోధించినవిధంగా సత్యమును బోధింపబద్ధులైయున్నారు. **ఆదిఅపోస్తలులు మాదిరి కాని సువార్త అంత్యకాల సువార్త అవ్వదు గాని అబద్దబోధకులు సువార్త అవుతాది.** గనుక విశ్వాసులైన మీరు ప్రతీబోధను పరిశీలించి సత్యమును గ్రహించవలసియున్నది. అపోస్తలులు వ్రాసిన పత్రికలే మనకు ప్రామాణిక వ్రాతలు. అవి అన్నీ హెబ్రీ –గ్రీకులో వ్రాయబడినట్లు మన బైబిలు సొసైటీవారు చెప్పుచున్నారు. **"ఇది ఆదిమ హెబ్రీ గ్రేకు భాషలలో నుండి భాషాంతరము చేయబడినది"** అని మన బైబిలునందును మనం చదువుచున్నాము.

గనుక ఆదిఅపోస్తలులు వ్రాసిన వ్రాతలు తర్జుమాలు చేయబడుచూ (**AD**100 –200 వరకూ గ్రీకులోనికి, **AD**1380 –1611 వరకు ఇంగ్లీషులోకి, **AD**1700–1953వరకూ తెలుగులోకి) రక్షకుని నామము (యషువ మెస్సీయ) తొలగించబడి డూప్లికేట్ నామములు (ఈసస్ క్రిస్టోస్, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు) తగిలించుట జరిగినది. గనుక అంత్యకాలసువార్త అని బోధించువారు ఈ సత్యమును ప్రజలకు తప్పక తెలియపర్చాలి. అంతేకాదు ఆదిఅపోస్తలులు అనుసరించిన ప్రతీవిధానమును ప్రజలకు తేటతెల్లంగా బోధించాలి. అదిమాని ఎవడో మానవుడ్ని **(బ్రన్‌హామ్‌ని)** ఎత్తిచూపించుట, ఏడవ సంఘకాలదూత అని ప్రకటించుట అబద్ధ బోధకుల పనియైయున్నది. మొదటి సంఘకాలదూత అపోస్తలుడైన సౌలు అయ్యితే, సౌలు అననీయ ద్వారా మొదటి శతాబ్దంలో **"యషువ మెస్సీయ"** నామమున బాప్తీస్మం పొందాడు, అదేనామంలో బాప్తీస్మం యిచ్చాడు. అ॥కార్య 22:16, 19:5 ఈ రిఫరెన్సులు మీరు అపోస్తలుడైన లూకా వ్రాసిన ఒరిజినల్ వ్రాతలలో చూడండి. తప్పుడు తర్జుమాచేసిన తెలుగు బైబిలు చదివి "యేసునామము" అంటే అది అంత్యకాల సువార్త అవ్వదు, అబద్ధబోధకుల సువార్త అవుతుంది. మొదట హెబ్రీ తరువాత గ్రీకు, ఇంగ్లీషు అటుతరువాత తెలుగులోకి వచ్చింది బైబిలు.

**బైబిలు సొసైటీవారి మోసమును గ్రహించండి :** మత్తయి 1:1, మార్కు 1:1, 8:29, లూకా 2:11 లో 1 అనివేసి ఫుట్‌నోట్‌లో క్రీస్తు అను శబ్ధమునకు అభిషిక్తుడని అర్ధము అని వ్రాసి యోహాను 1:4లో మాత్రం మెస్సీయ అనుమాటకు అభిషిక్తుడని అర్ధము అని వ్రాసి దొంగలు దొరికిపడ్డారు. అటులనే మత్తయి 1:21, లూకా 2:21, యోహాను 1:45 లో 1 అనివేసి పుట్‌నోట్‌లో యేసు అను శబ్ధమునకు రక్షకుడని అర్ధము అని వ్రాసారు. తరువాత **"అధ్యయన బైబిలు"** అని వేరొక బైబిలు ప్రింట్‌చేసి దానిలో మత్తయి 1:21కి వివరణ ఇస్తూ హెబ్రీపదం **"యెషూవ"** అని ఒప్పుకుంటూ దాని నుండి యేసు అనేపేరు వచ్చిందని వక్రీకరించారు. ఇది బైబిలు సొసైటీవారు చేసిన గొప్పమోసం. పరిశుద్ధాత్మ మీకు ఉంటేనే తెలుస్తుంది ఈ విషయం. మీకు పరిశుద్ధాత్మ ఉందా?

**యేసునామ సహోదరులకు యషువ మెస్సీయ నామం ఎలాతెలిసింది?** తూర్పుగోదావరిజిల్లా, అంతర్వేదిపాలెంలో ఎన్.వి.రత్నం అనే **"యేసునామం"** పాస్టరుగారు ఒకాయన ఉండేవారు. నేను, జాన్‌సన్‌గారు (బూరధ్వని ఎడిటర్,కాకినాడ) కలిసి అనుకోకుండా ఆయనను దర్శించడాన్కి వెళ్ళాము. జాన్‌సన్‌గారంటే చాలామందికి భయం. ఆఖరికి ఏకత్వం బోధించేవారు కూడా భయపడేవారు. మమ్మలను చూసి ఆయన చాలా కంగారుపడి, ఏమిటీ! ఈ సడన్ విజిట్? అంటూ బెంబేలుపడ్డారు. కొంతసేపయ్యాక, తేరుకొని చాలా విషయాలు మాట్లాడుకున్నాం. ఆమాటల సందర్భంలో ఆయన జాన్‌సన్‌గారితో మాట్లాడుతూ, **"అయ్యగారూ! మనమింతవరకూ యేసునామమే సత్యమంటూ చాలా బోధలుచేసి బహుబలంగా సువార్త చేస్తున్నాము గాని "యేసు" అనే పేరుకూడా తప్పేనండి"** అని అన్నారు. అదెలాగ? అని జాన్‌సన్‌గారు అడిగారు. ఇంతలో ఆయన **"The Sacred Scriptures"** అనే బైబిలు తీసుకొచ్చి ఆయనకి ఇచ్చారు ఆయన ఆ బైబిలును అటూ ఇటూ చూసి, ఇది ఎక్కడ దొరుకుతాది? వేరే కాపీ ఏమైనా ఉందా? అని అడిగారు పర్వాలేదు తీసుకోండి అని యిచ్చారు ఎన్.వి.రత్నం గారు. తర్వాత ఆయన జాన్‌సన్‌గార్ని ఒక ప్రశ్న అడిగారు. **"మరి యేసునామం తప్పు అయ్యినపుడు యషువ మెస్సీయనామంలో మరళా మనం బాప్తీస్మం పొందాలిగదా?"** దానికి జాన్‌సన్ గారు సమాధానం దాటించి వేరే టాఫిక్ మాట్లాడారు. మా ప్రయాణంలో అదే ప్రశ్న జాన్‌సన్‌గార్ని నేనడిగాను. తర్వాత చూద్దాం అంటూ తప్పించారు. ఆయన కాకినాడ వెళ్ళి తర్వాత నెల పత్రికలో క్రీస్తు అనేది తప్పు మెస్సీయ అనేది కరెక్టు అని వ్రాయడం మొదలెట్టారు. అదేవిధంగా **"అపోస్తలిక్**

P.T.O.

**పెంతెకోస్తు సంఘము"** అని ఉండే ఆయన బోర్డును **"యాషువ సమాజము"** గా మార్చారు. బాప్తీస్మం విషయం మాత్రం గోప్యంగానే ఉంచారు. అలా అనేకమైన సత్యములు తెలిసి ఆయన బోధించలేదు, తన పత్రికలో ప్రకటించలేదు.

నేను సత్యాన్వేషిని గనుక, జాన్‌సన్‌గారిని తరచుగా బాప్తీస్మంగూర్చి అడుగుతూ ఉండేవాడిని అయితేసరే **"యషువ మెస్సీయ నామం"** లోనే బాప్తీస్మములు ఇస్తాను అన్నారు. ముందు మీరు తీసుకోవాలిగదా? అని అడిగాను. అయ్యగార్కి అహం దెబ్బతిని పిచ్చి పిచ్చిగా మాట్లాడటం మొదలెట్టారు. పెద్దఅయ్యగారుగదా! వేరొకరియొద్ద బాప్తీస్మం పొందడానికి అహం అడ్డువస్తుంది. శాస్త్రులు, పరిసయ్యుల లెవిల్‌కి ఎదిగిపోతే వాక్యానికి తలదించడం కష్టం. (లూకా 7:29,30) ఇక నన్ను వేరుచేసి మాట్లాడటం చేసేవారు. ప్రేమపోయి ద్వేషపు పొరలు ఆవరించడంతో హృదయంలో వేరయ్యిపోయాము.

అదేసమయంలో సహో.అరుణకుమార్ (వేమగిరి) వారి ప్రాంతములో ఒక మీటింగ్‌కి జాన్‌సన్‌గార్ని పిలవగా మేమంతా వెళ్ళాము. అక్కడే సహో. అరుణకుమార్ పరిచయం అయ్యింది. హృదయంలో ఉన్న ఈ బేధములనుబట్టి నా మీద ప్రసంగములు చేస్తూఉండేవారు. ఆ సభలలోనే ఒకనైట్ నేను మాట్లాడుతూ వాక్యంతో ఖండించాను. దాంతో అగ్రగణ్యుడిగా పేరు పొందిన జాన్‌సన్‌గారు పత్రికలో వ్రాస్తానని నన్ను బెదిరించారు. నీవు **"బూరధ్వని"** పత్రికలో వ్రాస్తే **"కావలివాని బూరధ్వని"** అనే పత్రిక బయటకుతీసి నీ అక్రమమును బయటపెట్టాల్సి ఉంటుందని నేను హెచ్చరించాను. ఆవిధంగా కొన్ని సం॥లు ఈ **"యేసునామ"** మోసగాళ్ళ మోసమును బయటపెడుతూవచ్చాను. వీరి బోధలలో ఉన్న తప్పులను నిశితంగా ఖండించాను.

ఒకరోజు అనుకోనిరీతిగా నేను మలికిపురం సెంటర్‌కు వెళ్తుండగా సహో. అరుణకుమార్, సహో. జోషి (గంటి) సెంటర్‌లో నిలబడి ఉన్నారు. బోధలలో తేడా ఉన్నప్పటికీ సహోదరులుగానే భావించి వారిని పలకరించాను. ఏమిటి విషయం అని అడగ్గా, అరుణకుమార్‌గారు: సహో.రాజేంద్రబాబుని(మధ్యగ్రూపు), సహో.సంపత్‌ని(అడ్డాలపాలెం), సహో.రాజుని(మొక్కతోట), పాస్టర్. పి.యల్. పరంజ్యోతిగారు పోలీసు స్టేషన్లో పెట్టించారని చెప్పారు. లోకల్ పెర్సన్స్ ఎవరైనా జామీను ఉంటే వారిని విడుదల చేస్తామని యస్.ఐ.గారు అన్నారు. ఉదయం నుండి తిరుగుతున్నాం ఎవ్వరూ దొరకలేదు. బ్రదరూ, మీరు ఏమైనా మాకు సహాయం చేస్తారా? అని అడిగారు. అదేమిటి సహోదరులారా! మీరు అపోస్తలులబోధ చేస్తున్నామంటున్నారు, ప్రజల సహకారం ఎందుకు? సెల్‌లో పాటలు పాడుతూ ఉంటే చెరసాల పునాదులు అదిరిపోయి, సెల్‌తాళాలు ఊడిపోతాయి. పోలీసులు బెదిరిపోతారు. మీ యేసునామబలం అక్కడ ఉపయోగించడం తెలియడంలేదా? అని వారిని ఎగతాళీ చేసాను. బ్రదరూ, ఇది సమయమా! అప్పుడంటే పవర్ (శక్తి) ఉండేది అంటూ నీళ్ళు నమిలారు. సరేపదండి అని వెళ్ళి "వీళ్ళుగాని వచ్చి సంతకాలు పెట్టకపోతే మిమ్మల్ని తీసుకొచ్చి సెల్‌లో వేస్తాను" అని యస్.ఐ.గారు కండీషన్ పెట్టగా దానికి నేను అంగీకరించి వారికి జామీను ఉండి వారిని నా యింటికి తీసుకొచ్చి, వాళ్ళ యింటికి పంపించాను. మేలు మరిచిపోయి సహో.అరుణకుమార్‌గారు నాపట్ల ప్రవర్తించారు. అదేరీతిలో యేసునామ సహోదరులు ప్రవర్తిస్తున్నారు. **నేను వారిని ప్రేమిస్తున్నానుగాని వారి తప్పుడు బోధను ప్రేమించను, సహించను. వారు సత్యమైన నామంలో బాప్తిస్మం పొందలేదు. వారు యిచ్చే బాప్తిస్మములు కూడా చెల్లవు.** ఏదో తెలుగు బైబిలు పట్టుకొని తెలుగు బైబిల్లో ఉన్నట్టుగా అంటే; తెలుగు బైబిల్లో **"యషువ మెస్సీయ"** లేదన్నప్పుడు మరి మీరు అప్పుడప్పుడూ యావె, యషువ మెస్సీయ అని ఎందుకు ఉచ్చరిస్తున్నారు? ప్రజలను మోసగించడానికే గదా! ఈ అక్రమమునే మేము సహించలేకపోతున్నాం. తెలుగు బైబిలుచరిత్ర చదవండి, ఇంగ్లీషు బైబిలుచరిత్ర చదవండి. అపోస్తలులు వ్రాసిన వ్రాతలు పరిశీలించండి. సహోదరులారా! ప్రజలను మోసగించకండి. అంత్యకాల సువార్త అంటూ అబద్ధపు సువార్త చెప్పి ప్రజలను నరకానికి పంపించకండి. మీరు చెప్పేది అంత్యకాల సువార్త కాదు. నేడైనా ముందు మీరు మారుమనస్సు పొందండి. నేడైనా ముందు మీరు సత్యమైన అపోస్తలులిచ్చిన బాప్తిస్మమునకు తలదించి పొందండి. లేకపోతే జాన్‌సన్‌గారి సమాజములు ఎలా నాశనం అయ్యిపోయాయో, అలాగే మీరూ–మీ సమాజములు చెదిరిపోయి వ్యర్థులైపోతారు. జాన్‌సన్‌గారు దురాత్మపూర్ణులై గర్వించి సత్యమైన బాప్తీస్మం పొందక నిరాకరించి, సబ్బాతును ద్వేషించి, ధర్మశాస్త్రంలేదంటూ, మమ్మును దూషించి, మాపై చెడువ్రాతలు వ్రాసి, దొంగప్రవచనములు చెప్పి ఆఖరికి మరణించారు. మీరు కూడా జాన్‌సన్‌గారిలా ప్రవర్తిస్తున్నారు, మీకూ ఆయనకు పట్టిన గతే పడుతుందేమో? ఆయన సమాజములవలె మీ సమాజములు చెదిరిపోయి వ్యర్థులైపోతారేమో ఆలోచించుకోండి. పరమతండ్రి యొక్క ఆత్మను దుఃఖపరచకండి. వాక్య వ్యతిరేక బోధలుమానెయ్యండి. ప్రజలను గుడ్డివాళ్ళనుగా చెయ్యకండి. మనుష్యులను ప్రేమించేవారిలా కాకుండా వాక్యమును ప్రేమించేవారిలా విశ్వాసులను తయారుచేయండి.

సత్యమైన అంత్యకాల సువార్త చెయ్యండి. ప్రస్తుతం మీరు చేస్తున్నది అంతా మోసం, ఇది మానెయ్యండి. అపోస్తలుల బోధ మీకు తెలియకపోతే మా దగ్గరకు రండి. మీకు మంచి భోజనము, మంచి వసతులు ఇచ్చి, సత్యమును బోధించి పంపిస్తాము. **నేడైనా మారుమనస్సు పొందండి సోదరులారా! ముందుమీరంతా మీ పాపక్షమాపణ కొరకు అపోస్తులులు ఇచ్చిన బాప్తీస్మమైన "యషువ మెస్సీయ నామమున" అ॥కార్య. 2:38 బాప్తీస్మం పొంది మీ పాపములను కడుగుకొనండి. మీకు లేని రక్షణ ప్రజలకు మీరేమి ఇస్తారు?** యేసునామ విశ్వాసులారా! మీ పాస్టర్లు చెప్పే దొంగమాటలు వినడం మాని, నిష్పక్షపాత బుద్ధితో వాక్యమును ప్రేమించే మనస్సును కలిగి ఉండండి. వ్యక్తులను పూజించడం, వ్యక్తులను ఆరాధించడం మానేసి, వాక్యమును గౌరవించడం నేర్చుకోండి.




పూర్తి వివరములకు

**బ్రదర్. ఐజక్ ఇ. కుసుమ**

**మలికిపురం** – 533 253, తూ॥గో॥జిల్లా

ఫోన్ : 08862–227613, 98493 85038, 99088 31613

**www.aotle-india.org, E-mail: info@aotle-india.org**


